# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 82 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 22 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 82 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 22 జులై 2023 పేజీలు : 4 వెల : 5/-

### కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారం మహోత్సవం
## బయలుదేరిన బిజెపి సంగారెడ్డి నేతలు



సంగారెడ్డి- ప్రభాత సూర్యుడు

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి రథసారథి మరియు అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారి ప్రమాణస్వీకారం

మిగతా 2లో...

### మణిపూర్ అంశంపై విపక్షాల ఆందోళన..
## ఉభయ సభలు వాయిదా




న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రెండో రోజు కుడా మణిపూర్ అంశం ఉబాయ సభల్లో విపక్షాల ఆందోళనకు దిగారు. దీనితో రెండో రోజు కుడా ప్రారంభమైన కాసేపటికే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. మణిపూర్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడటంతో ఎగువ, దిగువ సభలను వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు లోక్ సభ ప్రారంభంకాగానే మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. వెల్ లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు.

మిగతా 2లో...

# ఆ మూడు పార్టీలు.. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మూడు ప్రధాన పార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ తాము గత తొమ్మిదిన్నరేళ్ళలో చేపట్టిన పథకాలను, చేసిన అభివృద్ధిని చూపుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తోంది. విపక్ష కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు యధాశక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ నేతల పాదయాత్రలు కొనసాగాయి. ఆ తర్వాత ఆపరేషన్ ఆకర్ష మీద ఫోకస్ చేశారు. కర్నాటక ఎన్నికల ఫలితాల కారణంగా తెలంగాణ కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీల నేతల చేరడం ఊపందుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండైన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరు నెలల ఊగిసలాట తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పలు జిల్లాల్లో చిన్నా, చితకా నేతలు కూడా ఇపుడు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. చేరికల విషయంలో ప్రత్యేకంగా ఓ మాజీ మంత్రి స్థాయి నాయకుడిని ఇంఛార్జీగా నియమించుకున్న భారతీయ జనతా పార్టీ మాత్రం ఓ మోస్తరు చేరికలను కూడా సాధించలేకపోయిందనే చెప్పాలి. గతంలో వున్న ఊపును చూసి బీజేపీలో చేరిన

మిగతా 2లో...

### రానున్న రోజుల్లో దేశంలో
## భారీ నుంచి అతిభారీ వర్షాలు
- భారత వాతావరణ శాఖ హెచ్చరిక



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

గత కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, హిమాచల్,

మిగతా 2లో...

## అరవింద్ పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా. ఆరోపణలు నిరూపించాలని, లేకపోతే ముక్కు నేలకు రాయాని ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. బీఆర్ఎస్ లో అన్ని సింహాలే, కొన్ని పార్టీల్లో గ్రామ సింహాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ బాల్కొండలో అతిగా అసభ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణలో సంపద సృష్టించం అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలనలో అవినీతి జరగలేదా..? అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనెజీ డబ్బులు ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలుసని చురకలంటించారు. ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా ఆరోపణలు నిరూపించు, లేకపోతే ముక్కు నేలకు రాయాని సవాల్ విసిరారు. పేదల పక్షాన ఉండే పార్టీ బి ఆర్.ఎస్. పార్టీ అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ, డి.ఎన్.ఏ. బి.ఆర్.ఎస్. తో మ్యాచ్ కాదని అన్నారు. బంపర్ మెజార్టీ తో మళ్ళీ గెలుస్తాం, సర్వేల్లో కాంగ్రెస్ మా దారి దాపుల్లో లేదని అన్నారు. ధరణి మా పాలసీ, దళారులు మా పాలసీ అని అన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. ఈనెల (జూలై) 13న బాల్కొండలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని అరవింద్ ఆరోపించారు. బాల్కొండ ప్రజలకు మంత్రి ప్రశాంత్

మిగతా 2లో...

## షర్మిలకు తెలిసొచ్చిందా..!




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ కాంగ్రెస్‌లో వైఎస్సార్ టీపీ విలీనం ఖాయమైనట్టేనా అంటే?.కాంగ్రెస్ వర్గాల నుంచి అవునన్న సంకేతాలే వస్తున్నాయట. ఆ పనిమీదే షర్మిల బెంగళూర్ టూర్‌కు వెళ్ళినట్టు చెబుతున్నారు. యూపీఏ మిత్ర పక్షాల మీటింగ్ కోసం పార్టీ పెద్దలంతా బెంగళూర్ వచ్చినందున అక్కడే అన్ని విషయాలు మాట్లాడవచ్చని ఆమె అనుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీలకు మధ్య వర్తిత్వం వహిస్తున్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పిలుపుతోనే

మిగతా 2లో...

### సెప్టెంబర్‌లో భారత్
## జోడో యాత్ర-2



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

2024 లోక్‌సభ ఎన్నికలు ఇంక మిగిలుంది 8 నెలలు మాత్రమే. అందుకే...అన్ని పార్టీలు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈసారి బీజేపీతో డైరెక్ట్ వార్ ప్రకటించిన కాంగ్రెస్ ఈ విషయంలో కాస్త ముందంజలో ఉంది. రాహుల్ గాంధీ ఇప్పుడా పార్టీకి కాస్తో కూస్తో ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. పైగా...ఇటీవలే భారత్ జోడో యాత్రతో కాస్త చరిష్మా పెంచుకున్నారు. కర్ణాటక ఎన్నికల్లో గెలిచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడింది. అప్పటి నుంచి రెండో విడత భారత్ జోడో యాత్రకు హైకమాండ్ ప్లాన్ చేస్తోందని కొందరు కాంగ్రెస్ నేతలు చెప్పారు. సెప్టెంబర్‌లో భారత్ జోడో

మిగతా 2లో...

## మణిపూర్ ఘటనపై మండిపాటు

ఇంపాల్- ప్రభాత సూర్యుడు



మణిపూర్ వైరల్ వీడియో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పార్లమెంట్‌నీ కుదిపేసింది. ఇప్పటికే ఈ అమానుషానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి బైరెన్ సింగ్ ప్రకటించారు. ఆ తరవాత మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మొత్తంగా ఈ ఘటనకు సంబంధించి నలుగురు అరెస్ట్ అయ్యారు. మహిళను వివస్త్రను చేసి లాక్కెళ్లిన వ్యక్తిని థౌబల్ జిల్లాలో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ వీడియోపై పెద్ద ఎత్తున కలకలం రేగింది. ఎప్పుడో రెండు నెలల క్రితం ఇంత దారుణం జరిగితే...ఇన్ని రోజుల పాటు పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించాయి ప్రతిపక్షాలు. సోషల్ మీడియాలోనూ మణిపూర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 70 రోజుల తరవాత నిందితులను అరెస్ట్ చేయడంపైనా మండి పడుతున్నారు. స్థానికులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలతో మళ్లీ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయి. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో ప్రధాన నిందితుడి ఇంటికి నిప్పంటించారు స్థానికులు. ఈ వీడియో బయటకు వచ్చినప్పటి నుంచి మహిళలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉన్నట్టుండి నిందితుడి ఇంటి వద్దకు వచ్చి నిప్పంటించారు. ఈ

మిగతా 3లో...

### గుజరాత్ ప్రభుత్వానికి
## సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

రాహుల్ గాంధీ పరువు నష్టం దావా కేసులో మరో కీలక పరిణామం జరిగింది. రాహుల్‌ని దోషిగా తేల్చడంపై 10రోజుల్లోగా వివరణ ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది సుప్రీంకోర్టు. రాహుల్‌పై పిటిషన్

మిగతా 3లో...

### మణిపూర్ అంశంపై విపక్షాల ఆందోళన..

# ఉభయ సభలు వాయిదా

(మొదటిపేజీ తరువాయి)
ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ హింస, తాజా అంశాలపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని కార్యకలాపాలనూ పక్కనపెట్టి.. మణిపూర్ అంశంపై మాత్రమే సుదీర్ఘంగా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొనడంతో.. సభను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ప్రకటించారు.

### రానున్న రోజుల్లో దేశంలో

# భారీ నుంచి అతిభారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)
గుజరాత్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, ఒడిశా సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్ లోని ఏడు జిల్లాలు డెహ్రాడూన్, టెహ్రీ, పౌరీ, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్, నైనిటాల్, హరిద్వార్ కు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ఏడు జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు జులై 24వ తేదీ వరకూ రాష్ట్రానికి ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ లోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ లో జులై 22 వరకు భారీ వర్ష హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వచ్చే ఐదు రోజుల్లో మహారాష్ట్రలో మరో మూడు రోజుల్లో గుజరాత్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. దక్షిణ ప్రాంతంలోని కేరళ, కర్ణాటక, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో జులై 22 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కేరళలో కొన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ లు జారీ చేసింది.

# షర్మిలకు తెలిసొచ్చిందా..!

(మొదటిపేజీ తరువాయి)
వెళ్లినట్టు తెలిసింది. బెంగళూర్ వస్తామన్న టి కాంగ్రెస్ నేతలు కొంత మందిని వద్దని చెప్పి మరీ? షర్మిలను పిలవడంపై ఇప్పుడు గాంధీభవన్‌లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. షర్మిల తన పార్టీని తెలంగాణ కాంగ్రెస్‌లో విలీనం చేస్తారన్న చర్చ చాలా రోజుల నుంచి ఉంది. అయితే దాని మీద భిన్నాభిప్రాయాలు ఉండటంతోనే ఆలస్యం అవుతోందన్న వాదన కూడా ఉంది. ఆమె సేవల్ని తెలంగాణకు బదులుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించుకోవాలన్న సూచనలు ఇచ్చే వారు సైతం టి కాంగ్రెస్‌లో ఉన్నారు. కానీ? షర్మిల మాత్రం అధిష్ఠానం పెద్దలతో జరిగిన మాటల్లో తెలంగాణవైపే మొగ్గినట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కూడా చేరిక పట్ల కొంత సానుకూలంగానే ఉన్నట్టు సమాచారం. ఆమె రాక ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల్లో ప్లస్ అవుతుందని అధిష్ఠానానికి ఆయన నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. ఈ పరిస్థితుల్లో వైఎస్సార్ టీపీ విలీనం దాదాపు ఖాయమైనట్టేనంటున్నాయి టి కాంగ్రెస్ వర్గాలు. మరోవైపు షర్మిల రాకను వ్యతిరేకిస్తున్నవారు మరో వాదనను తెరమీదికి తెస్తున్నారట. 2018 ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి పనిచేయడమే రాజకీయంగా ఇబ్బంది కలిగించిందని, ఇప్పుడు షర్మిల రూపంలో మరో సమస్య వస్తుందన్న వాదనతో నివేదికలు ఇచ్చారట.

అయితే షర్మిలను వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురుగా మాత్రమే కాంగ్రెస్ అధిష్టానం చూస్తున్నట్టు చెబుతున్నారు. దీనికి తోడు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ ప్రభుత్వంలో చక్రం తిప్పిన కీలక నేత దీని వెనుక ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా కొద్ది రోజుల నుంచి కామ్‌గా ఉన్న షర్మిల వ్యవహారం బెంగళూర్ ఎపిసోడ్‌తో మళ్ళీ తెరమీదికి వచ్చింది. విలీనం దాదాపు ఖాయమైనట్టేనన్న వాదనలు గట్టిగా వినిపిస్తున్నందున తెలంగాణ కాంగ్రెస్‌లో ఆమె సేవల్ని ఎలా ఉపయోగించుకుంటారన్న ఉత్కంఠ పెరుగుతోంది. ఈ ఎపిసోడ్ పార్టీకి తలనొప్పిగా మారుతుందన్న వాదన మరోవైపు ఉంది. ఈ పరిణామాలు టి కాంగ్రెస్‌లో ఏం మార్పులు తీసుకువస్తాయో చూడాలి.

### ఆ మూడు పార్టీలు..

# అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)
వారిలో ఎక్కువ మందిపుడు ఆ పార్టీని వీడే ఆలోచనలు చేస్తున్నట్లు కథనాలు జోరందుకున్నాయి. కొత్త చేరికల మాటేమిటో కానీ ఉన్న వారిని కాపాడుకోవడం ఇపుడు ఈటల రాజేందర్ భుజస్కంధాలపై పెను భారంగా మారుతోంది. మరోవైపు చాన్నాళ్ళుగా సస్పెన్షన్ ఎత్తివేత గురించి ఎదురు చూస్తున్న హార్డ్ కోర్ హిందుత్వవాది ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా విసుగు చెందినట్లు కనిపిస్తోంది. ఆయన ఇటీవల ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీశ్ రావును కల్వడంతో రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్న కథనాలు మొదలయ్యాయి. వెంటనే స్పందించిన ఈటల రాజేందర్.. రాజాసింగ్ ఇంటికి మరీ బుజ్జగించారు. రాజాసింగ్‌ను గోషామహల్ నియోజకవర్గాన్ని వదిలేసి.. జహీరాబాద్ ఎంపీగా బరిలోకి దిగాలన్న ప్రతిపాదనకు అంగీకరిస్తే సస్పెన్షన్ ఎత్తివేతకు తాను చొరవ తీసుకుంటానని రాజేందర్ చెప్పినట్లు వార్తలొచ్చాయి. ఈటల ప్రతిపాదనపై రాజాసింగ్ ఎలా స్పందించారన్నది పక్కన పెడితే ప్రస్తుతానికి బీజేపీలోకి చేరే కొత్త నాయకులు కనిపించడం అటుంచి.. ఉన్న నాయకులను కాపాడుకోవడం ఇపుడు కమలనాథులకు గగనమైపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలో పార్టీలో ఊపు తెచ్చేందుకు, శ్రేణులను పోరాటానికి సమాయత్తం చేసేందుకు టీ.బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యూహరచన చేసినట్లున్నారు. అందుకే అటు పార్లమెంటు సమావేశాల ప్రారంభం రోజైనా పట్టించుకోకుండా హైదరాబాద్ సిటీలోనే వుండి కేసీఆర్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళపై ప్రభుత్వాధినేతలు చెబుతున్నదానికి వాస్తవ పరిస్థితికి పొంతన లేదని నిరూపించేందుకు చలో బాట సింగారం కార్యక్రమానికి పిలుపునిచ్చారు కిషన్ రెడ్డి. కిషన్ రెడ్డితోపాటు బాట సింగారానికి బయలు దేరిన బీజేపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి రోడ్డుపైనే బైఠాయించి.. తానేమైనా నేరస్థున్నా? లేక టెర్రరిస్టునా అంటూ పోలీసులపై హూంకరించారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బాట సింగారం బయలుదేరినా వారిని కూడా పోలీసులు నిలువరించారు. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత స్తబ్ధుగా మారిన బీజేపీ శ్రేణుల్లో మొన్నటి వరంగల్ మోదీ సభ ఇచ్చిన కిక్కు కంటే జులై 20న హైదరాబాద్ వేదికగా కిషన్ రెడ్డి చేసిన పోరాటం ఎక్కువ ఉత్సాహాన్నిచ్చిందని పార్టీ శ్రేణులు చెప్పుకోవడం విశేషం. ఇదే టెంపోని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ముమ్మరం చేయాలని కమలనాథులు భావిస్తున్నారు. ఇక అటు కాంగ్రెస్ నేతల్లోను కదనోత్సాహం రోజురోజుకూ ఇనుమడిస్తోంది. జులై 19న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఇంట్లో సమావేశమైన టీ.కాంగ్రెస్ నేతలు ఎన్నికల దిశగా అనుసరించాల్సిన వ్యూహాన్ని దాదాపు ఖరారు చేశారు. విడతల వారీగా, రాష్ట్ర స్థాయి కీలక నేతలు బస్సు యాత్రలు నిర్వహించాలని తీర్మానించారు. ఈలోగా పార్టీలో చేరేందుకు సిద్దమైన వారిని చేర్చుకోవడంపై దృష్టి సారించారు. జులై 20 పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఎంపీలు కూడా అయిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఢిల్లీ వెళ్లారు. నెలాఖరులో ప్రియాంక పర్యటనను ఖరారు చేయడం ఇపుడు ఈ కాంగ్రెస్ బృందం ముందున్న తక్షణ కర్తవ్యమని గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ప్రియాంక సభ ఖరారైతే పార్టీలో చేరే వారి జాబితాకు తుది రూపు నివ్వాలన్నది టీపీసీసీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇదంతా ఇలా కొనసాగుతుండగా ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఓబీసీ నేతలు ప్రత్యేకంగా భేటీలు నిర్వహిస్తూ వుండడం ఆసక్తి రేపుతోంది. కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఇంట్లో కీలక నేతలంతా భేటీ అయిన సందర్భంలోనే అటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతలు వి.హనుమంతరావు సారథ్యంలో భేటీ అయ్యారు. పార్టీలో ఓబీసీలకు ప్రాధాన్యత మరించ పెంచాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జరిగిన ఓబీసీ నాయకుల భేటీలో విహెచ్‌తోపాటు, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ పాల్గొన్నారు. త్వరలోనే బీసీ గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించామని విహెచ్ వెల్లడించారు. బీసీ గర్జనకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విహెచ్ చేసిన కామెంట్స్ ఆసక్తికరంగా వున్నాయి. " అగ్ర కులాలకే కాదు రిక్షా తొక్కేవాడికి కూడా టాలెంట్ ఉంటుంది.. అగ్రకులాల వాళ్ళు ఓబీసీలను అణగదొక్కుతున్నారు.. రాహుల్ జోడో యాత్రలో అన్ని వర్గాల వారిని కలిశారు.. కొందరు లేస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అంటున్నారు.. ఫస్ట్ 20 శాతం తెచ్చుకుందాం.. ఆ తర్వాత 50 శాతం గురించి ఆలోచిద్దాం.. ప్రతి పార్లమెంట్ పరిధిలో మూడు ఎమ్మెల్యే సీట్లు ఓబీసీలకు ఇవ్వాలని అడుగుతున్నాం ..నేనెవ్వరికి వ్యతిరేకం కాదు మా హక్కుల కోసం మేం పోరాడుతున్నాం.. ఫైనల్‌గా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మాటే వింటాను.. " అంటూ పార్టీలో ఓబీసీల వాదన తాను గట్టిగా వినిపిస్తానన్న సంకేతాల్నిస్తున్నారు విహెచ్. అయితే, అటు కోమటిరెడ్డి వెంకట రెడ్డి కూడా బీసీ రాగమందుకోవడం విశేషం. కాంగ్రెస్ పాలనలోనే బీసీలకు ప్రయోజనం వుందంటూ ? బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ ప్రకటించాలని వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇక సడన్‌గా అధికార బీఆర్ఎస్ పార్టీలోనే ఓబీసీ నేతలూ భేటీ అవడం కూడా ఆసక్తికరమైన పరిణామంగా కనిపిస్తోంది. మంత్రులు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ తదితరులు జులై 19న హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కేసీఆర్ ప్రభుత్వం ఓబీసీ వర్గాలకు ఏ మేరకు సంక్షేమ ఫలాలను అందించిందో వివరించే ప్రయత్నం చేశారు. జులై 25న మరోసారి భేటీ కావాలని, దానిని మరింత విస్తృతంగా నిర్వహించాలని తలపెట్టారు. తదుపరి భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్స్, 93 బీసీ కుల సంఘాల నేతలను ఆహ్వానించాలని నిర్ణయించారు. ఆ తర్వాత హైదరాబాద్ వేదికగా భారీస్థాయిలో ఓబీసీల బహిరంగ సభకు ప్లాన్ చేయాలని బీఆర్ఎస్ మంత్రులు భావిస్తున్నట్లు సమాచారం. దీనికి ఓబీసీల ఆత్మ గౌరవ సభ అని నామకరణం చేయాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ గర్జనకు ప్లాన్ చేస్తుంటే.. దానికి పోటీగా బీఆర్ఎస్ ఓబీసీల ఆత్మ గౌరవ సభకు ప్లాన్ చేస్తోంది.

### సెప్టెంబర్‌లో భారత్

# జోడో యాత్ర–2

(మొదటిపేజీ తరువాయి)
యాత్ర సెకండ్ ఫేజ్ ఉంటుందని సమాచారం. భారత్ జోడో యాత్ర రెండో విడత ప్రారంభించేందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలు మంచి బూస్ట్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. భారత్ జోడో యాత్ర రెండో విడత ఉంటుందని ఇంతకు ముందే కాంగ్రెస్ సంకేతాలిచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు రాహుల్ గాంధీ, ఇతర నాయకులు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన దాదాపు 4,000 కిలోమీటర్ల ప్రయాణం తరువాత.. మరో యాత్ర కోసం పార్టీ శ్రేణుల్లో చాలా ఉత్సాహం, శక్తి ఉందని చత్తీస్ ఘడ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశాల సమయంలో చెప్పారు. ఈసారి ఈస్ట్–టు–వెస్ట్ యాత్ర ఉంటుందని.. బహుశా అరుణాచల్ ప్రదేశ్ లోని పసిఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్‌బందర్ వరకు సాగే అవకాశం ఉందని ఫిబ్రవరిలో కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తెలిపారు. రెండో విడత యాత్ర ఆకృతి భారత్ జోడో యాత్ర తొలి విడతతో పోలిస్తే కొంచెం భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ మార్గంలో నదులు, అరణ్యాలు ఎక్కువగా ఉన్నందున సవాళ్లతో కూడి ఉంటుందని ఆలోచిస్తున్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నెలల పాటు సాగిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నంచి కశ్మీర్ వరకూ చేశారు. అక్కడ సభ నిర్వహించి ఆ యాత్రకు ముగింపు పలికింది కాంగ్రెస్. ఈ జర్నీలో తాను ఎన్నో నేర్చుకున్నట్టు చెప్పారు రాహుల్ గాంధీ చాలా సార్లు చెప్పారు. అంతే కాదు. ఇది గ్రాండ్ సక్సెస్ అయిందనీ వెల్లడించారు. పాదయాత్ర పార్టీ కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహం వచ్చిందని.. . అందుకే మరోసారి ఇలాంటి యాత్ర కొనసాగించాలని భావిస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. బెంగళూరులో రెండ్రోజుల భేటీ తరవాత విపక్షాల కూటమి జఖం పేరుని మారుస్తూ అధికారికంగా ప్రకటించింది. ఎఔఆఎం గా మార్చుతున్నట్టు వెల్లడించింది. దీనిపై ఇప్పటికే చాలా ఇంట్రెస్టింగ్ చర్చ జరుగుతోంది. ఈ కూటమిలో మొత్తం 26 పార్టీలున్నాయి. చివరి వరకూ ఎన్ని పార్టీలు గట్టిగా నిలబడతాయన్నది క్లారిటీ లేకపోయినా... పేరులో "ఇండియా"ని చేర్చి చాలా స్ట్రాటెజిక్‌గా వ్యవహ రించాయి. ఇక్కడ ఆసక్తికరమైన విషయం...ఎఔఆఎం అనే పేరుని సజెస్ట్ చేసిందెవరు అనేదే. కొంత మంది ఇది రాహుల్ గాంధీ ఐడియానే అని చెప్పినప్పటికీ పలువురు నేతలు మాత్రం దాన్ని కొట్టి పారేశారు. రాహుల్ తరవాత గట్టిగా వినిపిస్తున్న పేరు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. ఆమె సూచనతోనే ఈ పేరు పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై ఒక్కోరి వాదన ఒక్కోలా ఉంది. ఓ కాంగ్రెస్ ప్రతినిధి రాహుల్ గాంధీ సూచనతోనే ఈ పేరు పెట్టారని చెప్పగా...ఒఓఅ ప్రతినిధి మమతా సలహాతోనే ఈ పేరు పెట్టారని క్లెయిమ్ చేసుకున్నాడు. మరి కొందరు మాత్రం ఇది అందరూ కలిసి తీసుకున్న నిర్ణయం అని తేల్చి చెబుతున్నారు.

# అరవింద్ పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)
రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాల్కొండలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని ఎంపీ అరవింద్ అన్నారు. బత్తాపూర్‌లో శ్రీకాంత్, వంశీరెడ్డి అక్రమంగా క్వారీ క్రషర్‌లను నడుపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా ఐదేళ్లపాటు నడిచిందని అన్నారు. బాల్కొండ ప్రజలకు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లు రూ.51 లక్షలు చెల్లించకపోతే విద్యుత్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. సామాన్యుడు కరెంటు చార్జీ రూ.2వేలు చెల్లించకపోతే కరెంటు కోత తప్పదన్నారు. దీనికి మంత్రి జగదీష్ రెడ్డి సమాధానం చెప్పాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### 29న ఐటీ హబ్ ప్రారంభం

కేటీఆర్ చేతుల వీరీదుగా ఈనెల 29న ఐటి హబ్ ప్రారంభం అవుతుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించిన ఐటీ హబ్‌లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ గణేష్ గుప్తాతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు నిజామాబాద్ జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. విదేశీ కంపెనీలు వచ్చేందుకు సహకరించిన బిగాస్‌కు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గ్రావిరీణ స్థాయిలో ఐటీ ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఐటీ హబ్ అనేది కేవలం ఉద్యోగమే కాదు, ఉద్యోగాల కల్పనకు కూడా దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐటీ హబ్ స్థలాన్ని యువత తమ నైపుణ్యంతో ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిజామాబాద్‌లో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి ఐటీ హబ్ కేంద్ర బిందువుగా నిలుస్తుందన్నారు. ఇది మొదటి దశ మాత్రమేనని, త్వరలో రెండో దశగా ఐటీ హబ్‌ను ప్రారంభిస్తామన్నారు. పారిశ్రామిక పార్కు, ఆటో పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిజామాబాద్ నంబర్ వన్ ఐటీ హబ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఐటి ఉద్యోగాలు అంటే కేవలం బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకే పరిమితమైందని అయ్యారు. గ్రావిరీణ స్థాయిలో ఐటి విద్య అభ్యసించినవారి కోసం ఐటిఉద్యోగాలు అందించే లక్షంతో ఈ ఐటి హబ్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. యువత తమ స్కిల్స్ తో ఐటి హబ్ స్పేస్ ను వాడుకోవాలని అన్నారు. ఫస్ట్ ఇంటర్వ్యూ లో జాబ్ రాకుంటే నిరుత్సాహ పడొద్దని సూచించారు. 745 సీట్లు ఉన్నాయి.. రెండవ సారి ప్రయత్నం చేయాలని, 745 సీట్ల తో పాటు టాస్క్ అధ్వర్యంలో లో 1000 మంది కి ఐటి లో ఇతర రంగాల్లో శిక్షణ అందిస్తామన్నారు. నిజామాబాద్ లో సాఫ్ట వేర్ అభివృద్ధి కి ఐటి హబ్ కేంద్ర బిందువు అవుతుందని అన్నారు. ఇండస్ట్రియల్ పార్క ,ఆటో పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. 10 వేల రిజిస్టేషన్ లు రావటం చాలా గొప్ప విషయమన్నారు. యువత రాజకీయల సంగతి కంటే ముందు ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని అన్నారు. బి.ఆర్.ఎస్. లో అన్ని సింహాలే, కొన్ని పార్టీల్లో గ్రామ సింహాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ బాల్కొండలో అతిగా అసభ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణలో సంపద సృష్టించం అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలనలో అవినీతి జరగలేదా..? అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డబ్బులు ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలుసని చురకలంటించారు. ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా ఆరోపణలు నిరూపించు, లేకపోతే ముక్కు నేలకు రాయాని సవాల్ విసిరారు. పేదల పక్షాన ఉండే పార్టీ బి ఆర్.ఎస్. పార్టీ అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ , డి.ఎన్.ఏ. బి.ఆర్.ఎస్. తో మ్యాచ్ కాదని అన్నారు. బంపర్ మెజార్టీ తో మళ్ళీ గెలుస్తాం, సర్వేల్లో కాంగ్రెస్ మా దారి దాపుల్లో లేదని అన్నారు. ధరణి మా పాలసీ, దళారులు మా పాలసీ అని అన్నారు.

# కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారం మహోత్సవం

### బయలుదేరిన బిజెపి సంగారెడ్డి నేతలు

(మొదటిపేజీ తరువాయి)
మహోత్సవానికి బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ కిరణ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు నంద రెడ్డి, బిజెపి నాయకులు దేవేందర్ రెడ్డి పెంట రెడ్డి జైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రమేష్ గుప్తా, రమేష్, మహిళా మోచ అధ్యక్షురాలు పూర్ణిమ, బసమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, అలివేలి, మురళీధర్ రెడ్డి, నరసింహ, కనకరాజు, శేఖర్, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, సాయి కృష్ణ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మణిపూర్‌లో ఏం జరుగుతోంది...

మనదేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణిపూర్ హింసతో అట్టుడికి పోతోంది. చాలామంది మణిపూర్ పౌరులు తమ ప్రాణాలు కాపాడు కోవడానికి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. షరా మామూలుగానే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలు మణిపూర్ లో అధికారంలోవున్న బిజెపిని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. బిజెపి ఈ విమర్శలను గట్టిగా ఖండిస్తోంది. ఈ రాజకీయ విమర్శలు , ప్రతి విమర్శలు పక్కనపెట్టి నిష్పక్షపాతంగా మణిపూర్ సమస్యను లోతుగా అధ్యయనం చేస్తే మనకు ఎన్నో భయంకరమైన కుట్రలు తెలుస్తాయి. మణిపూర్ కు ఆ పేరు రావడానికి కారణం అక్కడ అతి విలువైన మణులు విరివిగా దొరికేవట. పురి అంటే పట్టణం. మణులపురం మణిపూర్ గా మారింది. అర్జునుడి భార్యల్లో ఒకరైన చిత్రాంగద పుట్టింది మణిపూర్ లోనే. వారి కొడుకైన బబ్రువాహనుడు , మణిపూర్ ను చాలా కాలం పరిపాలన చేసాడు. వైష్ణవ పరంపర కు చెందిన హిందువులు అక్కడ జీవించేవారు. 1894 లో ఇంగ్లాండు కు చెందిన విలియం పెట్టిగ్రు అనే ఒక క్రైస్తవ మిషనరీ మణిపూర్ వచ్చాడు. అంతవరకూ అక్కడ అమెరికన్ బ్యాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ మతమార్పిడులు చేస్తుండేది. అపుడు ఈ పెట్టిగ్రు బ్యాప్టిస్ట్ గా మారి తన ఇవాంజలీజం ను వేగవంతం చేసాడు. మణిపూర్ ప్రధానంగా రెండు ప్రాంతాలు. లోయ ప్రాంతం , కొండప్రాంతం. లోయ ప్రాంతంలో హిందువులు వుంటారు. కొండ ప్రాంతంలో ఆదివాసీలు వుంటారు. వీళ్ళలో కుకీలు ముఖ్యమైన వారు. ఈ రెండు ప్రాంతాల్లో ని వాళ్లకు గొడవలు లేవు. సామరస్యంగా వుండేవారు. ఇద్దరి మధ్య పెళ్లిళ్లు కూడా జరిగాయి. పెట్టిగ్రు మొదట కొండ ప్రాంతమైన యూక్రుల్ వెళ్ళాడు. అక్కడ ఒక బడిని , ఆసుపత్రిని ప్రారంభించాడు. పెట్టిగ్రు బైబిల్ ను స్థానిక మాండలికం అయిన తంగకుల్ లోకి అనువాదం చేసాడు. సేవ , విద్య పేరుతో ఆదివాసులను ఆకట్టుకొన్నాడు. తరువాతి రోజుల్లో అక్కడికి వాటికిన్ రాబర్ట్ , యు. ఎం .ఫాక్స్ , డా.జి.జి. క్రోజియర్ అనే క్రైస్తవ మత ప్రచారకులు వచ్చారు.

1914 లో మొదలయిన మొదటి ప్రపంచ యుద్ధం ఈ మొత్తం పరిస్థితి ని మార్చేసింది. ఇంగ్లాండ్ తరపున యుద్ధం చేయడానికి మణిపూర్ లోని కుకీలను ఇక్కడి బ్రిటిష్ ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే కుకీలు తిరగబడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వం పై కుకీలు గెరిల్లా పోరాటం చేశారు. కుకీల పోరాటం చూసి ఆంగ్లేయులు బిత్తరపోయారు. రెండు సంవత్సరాలు కుకీలు భీకరంగా పోరాడి చివరకు ఓడిపోయారు. అక్కడి నుండి ఈశాన్యప్రాంతంలో బ్రిటిష్ ప్రాబల్యం పెరిగింది.

నెహ్రూ -ఇర్విన్ పాలసీ మణిపూర్ చరిత్రలో ఒక మైలురాయి అని చెప్పవచ్చు. ఆదివాసిలను ప్రధాన స్రవంతి లోకితీసుకురావడం , వారి జీవన స్థితి గతులను అధ్యయనం చేయడం అనే అందమైన మాటలు చెప్పారు. మిగిలిన దేశంలో అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుంటే , ఈశాన్యం మాత్రం వెనకబడిపోయింది. మణిపూర్ మూడు ప్రధాన గిరిజన తెగలున్నాయి. మేయ్తీ, కూకీ, నాగా తెగలు. అయితే, ప్రభుత్వఉద్యోగాల్లో కుకీలదే సింహభాగం. ఇప్పుడక్కడ జరుగుతున్న ఘర్షణలు మేయ్తీ , కూకీల మధ్య జరగుతున్నదే. ఈ అల్లర్లలో ఈ కుకీలకు ఆయుధాలు కొనుగోలు చేసేందుకు విదేశీ నిధులు వస్తున్నాయని నిఘా వర్గాల సమాచారం. మణిపూర్ లో కూకేతరులను గుర్తించి మరీ తరిమిగొడుతున్నారు. ఇపుడు ఈ కుకీలు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండు చేస్తున్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 20 న మణిపూర్ హైకోర్టు మేయ్తీ అనే ఆదివాసీలను కూడా కుకీల లాగా ఎస్టీలలోకి కలపాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. వారికి ఎస్టీ హోదా లభిస్తే మీటేల్, ఇతర ఆదివాసులు భూభాగాలను కొంటారని కుకీలు ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారు. మణిపూర్లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అనంతరం వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా, ఈ ఘటనను సర్వోన్నత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించింది. ఇది తమను తీవ్రంగా కలిచివేసిందని, ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే.. తామే తీసుకుంటామని హెచ్చరించింది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరంగా జులై 28లోగా నివేదిక అందజేయాలని కేంద్రం, మణిపూర్ ప్రభుత్వాలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ఆదేశించింది.


## పేరుకే వైయస్సార్ నగర్.... రోడ్లు బురదమయం!



**ఎమ్మిగనూరు – ప్రభాత సూర్యుడు:** పట్టణ సమగ్ర అభివృద్ధిని కోరుతూ సిపిఎం పార్టీ ఎమ్మిగనూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముగితిపేట, ఎన్టీఆర్ కాలనీ, శివన్ననగర్, వైయస్ నగర్ వీధులలో పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంజిల్లా నాయకులు గోవిందు, రాముడు, కృష్ణ, లక్ష్మన్న, లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాలనీలో బురదమైన బురద మయమైన రోడ్లతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాని పరిస్థితి ఉందని, స్థానిక ప్రజలు పాదయాత్ర బృందానికి తెలియజేశారు. పాలకులు ఎన్నికల సందర్భంగా మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగల తొక్కారని ఆరోపించారు. ఇప్పటికే దోమల వల్ల డెంగ్యూ, మలేరియా జ్వరాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీకి నిధులు మంజూరైనప్పటికీ కమిషనర్ మాత్రం రోడ్లు వేయడాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని సిసి రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, డ్రైనేజీ నిర్మించాలని, రెండు పూటలా తాగునీటి సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ 22, 23, 24 తారీకుల్లో ఎమ్మిగనూరు పట్టణమంతా పాదయాత్ర నిర్వహిస్తుందని వారు తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాటాలకు ముందు రావాలని సిపిఎం పార్టీ ప్రజలను కోరింది.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**



**జగిత్యాల – ప్రభాత సూర్యుడు :** భారీ వర్షాలు నైపద్యంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ఇలాంటి ప్రమాదం జరగకముందే ప్రతి చెరువులో నీటి నిల్వలు పర్యవేక్షించి,వాగులు, వంకలు, చెరువులు, బ్రిడ్జ్ ల వద్ద హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని జడ్పీ చైర్పర్సన్ దావ వసంత – సురేష్ అన్నారు. శుక్రవారం గత నాలుగు రోజుల నుండిఎడతెరిపిలేని వర్షాల కారణంగా అధికారులతో జడ్పీ చైర్పర్సన్ దావ వసంత –సురేష్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ ఇలాంటి ప్రాణం నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని సూచించారు. పమాదం జరగకుండా వాగులు వంకలు,చెరువులు బ్రిడ్జ్ ల దగ్గర హెచ్చరిక బోర్డ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ప్రజలు రైతులు విద్యుత్ స్తంభాలు , తెగిన వైర్లతో అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు, లొతట్టు ప్రాంతాలు, వాగులు, ఒర్రెలు, నీటి ప్రవహక ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ లు, రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రంగం, స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయం తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని అన్నారు. ప్రజలూ అత్య అవసరం ఐతే తప్ప బయటకు వెళ్ళవద్దు అని చుచించారు. వర్షాకాలం సందర్భంగా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అవసరమైన పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెల్త్, శానిటేషన్ విభాగాలు కలిసి పని చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యానికి, పరి శుభ్రతకు మరింత ప్రాధాన్యం ఇచ్చే కార్య క్రమాలను చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు సంబంధించి ఫాగింగ్, యాంటీ లార్వాల్ వంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించ్చి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా కేసీఆర్ గారు ప్రజలకు అండగా ఉంటు కాపాడుకుంటరు అని అన్నారు, జిల్లా మంత్రి ఈశ్వర్ నాయకత్వంలో జిల్లా శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. ఎవరి విధులు వారు నిర్వర్తిస్తూ, అందరం కలిసి కట్టుగా ప్రజలకు బాసటగా ఉండాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో జడ్పీ సీఈవో రమనుజనచర్యులు, విద్యుత్తు శాఖ అధికారి ఎస్ఈ సత్య నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ అశోక్ కుమార్, దేవరజం డీపీవో, ఎంపిడివో లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### తెలంగాణ అకాడమి

# ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**నిజామాబాద్ – ప్రభాత సూర్యుడు :** తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ఐటీ హబ్‌లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వమించిన ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ గణేశ్ గుప్తాతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు గొప్ప విషయమని అన్నారు. విదేశీ కంపెనీలు రావడానికి సహకరించిన మహేశ్ బిగాలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఐటీ ఉద్యోగాలు అందించడమే లక్ష్యంతో ఈ ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఐటీ హబ్ అంటే కేవలం ఉద్యోగమే కాదని.. ఉద్యోగాలు సృష్టించేందుకు కూడా దోహ దపడుతుందని అభిప్రాయపడ్డారు. యువత తమ నైపుణ్యాలతో ఐటీ హబ్ స్పేస్‌ను వాడుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. నిజామాబాద్‌లో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి ఐటీ హబ్ కేంద్ర బిందువు అవుతుందని తెలిపారు. ఇది మొదటి దశ మాత్రమే అని, త్వరలో రెండో దశగా ఐటీ హబ్ కూడా ప్రారంభిస్తామని చెప్పారు. ఇండస్ట్రియల్ పార్క్, ఆటో పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిజామాబాద్ ఐటీ హబ్ నంబర్‌వన్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మణిపూర్ ఘటనపై మండిపాటు

(మొదటిపేజీ తరువాయి)

పరిణామాలపై ముఖ్యమంత్రి బైరెన్ సింగ్ స్పందించారు. "ఆ వైరల్ వీడియో చూసిన తరవాత వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని నిర్ణయించుకున్నాం. మానవత్వానికే మచ్చ తెచ్చే దారుణమైన ఘటన ఇది. ఇప్పటికే కొందరిని అరెస్ట్ చేశాం. విచారణ కొనసాగుతోంది. చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలపై ఇలాంటి అమానుషాలకు ఇదే ముగింపు కావాలి. మహిళల్ని గౌరవించాలి.

నిందితులకు ఉరిశిక్ష వేసే యోచనలో ఉన్నామనీ తేల్చి చెప్పారు బైరెన్ సింగ్. మహిళలను అలా అవమానించడాన్ని చూసి గుండె మండిపోయిందని అన్నారు. సుమోటోగా స్వీకరించిన పోలీసులు వెంటనే నిందితుడిని అరెస్ట్ చేశారని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. "ఇద్దరు మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వీడియో చూసి నా గుండె మండిపోయింది. చాలా దారుణమైన చర్య ఇది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించాం. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతానికి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాదు..ఉరిశిక్ష వేసే ఆలోచనలో కూడా ఉన్నాం. ఇలాంటి అమానవీయ ఘటనలకు మన సమాజంలో తావు లేదు" బైరెన్ సింగ్, మణిపూర్ ముఖ్యమంత్రి తెలిపారు.

# గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పుని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది సుప్రీం ధర్మాసనం. ఈ పిటిషన్‌ని ఒకే వైపు నుంచి కాకుండా రాహుల్ వైపు నుంచి కూడా పరిశీలించాలని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాహుల్ గాంధీ ఈ కేసు వల్ల 100 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. శిక్ష పడిన కారణంగా చివరి పార్లమెంట్ సమావేశాలకు ఆయన హాజరు కాలేకపోయారని...ఇప్పుడు కొనసాగుతున్న సమావేశాలకూ వెళ్లేందుకు అర్హత లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ఆగస్టుకి వాయిదా వేసింది ధర్మాసనం. రాహుల్ గాంధీ తరపున అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. పరువు నష్టం దావా కేసులో గుజరాత్ హైకోర్టు స్టే పిటిషన్‌ని కొట్టేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. 2019లో ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటి పేరుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఓ బీజేపీ నేత సూరత్ కోర్టులో పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన కోర్టు రాహుల్‌ని దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. ఈ తీర్పుని సవాలు చేస్తూ గుజరాత్ హైకోర్టులో స్టే పిటిషన్ వేశారు రాహుల్. విచారణ చేపట్టిన గుజరాత్ కోర్టు..ఈ పిటిషన్‌ని తిరస్కరించింది. జులై 7న ఈ పిటిషన్‌ని కొట్టేసింది. సవాలు చేస్తూ వారంరోజుల తరవాత రాహుల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రాహుల్ గాంధీని సూరత్ కోర్టు దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. 2019లో కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చేసిన క్రమంలో మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "దొంగలందరికీ మోదీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుంది" అంటూ అప్పట్లో ఆయన చేసిన కామెంట్స్ సంచలనమయ్యాయి. బీజేపీ తీవ్రంగా మండి పడింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు...రాహుల్‌కు శిక్ష విధించింది.

# వేగంగా వరినాట్లు

**మెదక్– ప్రభాతసూర్యుడు**

తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న తుఫాను ప్రభావానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అయితే కొందరు మహిళలు వర్షం వస్తున్న లెక్క చేయకుండా పొలం పనులు చేస్తున్నారు. తెలంగాణలోని ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొందరు మహిళలు వరినాట్లు వేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వరస కట్టి పాటగా పాడుకుంటున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్ ఇతర సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ వరినట్లు వేస్తూ పాటలు పాడుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక పరిసర ప్రాతంలో ఉన్న కూడవెల్లి వాగు కూడా పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలోని తొగుట, మిరుదొడ్డి, అక్బర్ పేట, దుబ్బాక ప్రాంతాలను కలుపుకోని ప్రవహిస్తుంది. ఈ ప్రాంతంలో జోరుగా నారుమల్లు దున్ని వరి నాట్లు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మిరుదొడ్డి ప్రాంతంలోని మహిళలు ఉత్సాహంగా, ఉల్లాసంగా వర్షం వస్తున్నప్పటికీ టార్పిన్ కవర్లు కప్పుకుని, వరి నాట్లు వేస్తూ ఇలా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇలా పాటల రూపంలో పాడుతున్న మహిళ రైతులను చూస్తూ అందరూ తమ తమ ఫోన్లలో రికార్డ్ చేస్తున్నారు.



ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదినోత్సవం సందర్భంగా టిపిసిసి కార్యదర్శి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు బెంగళూరులోని ఖర్గే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తాజా రాజకీయ పరిణామాలను చర్చించినట్లు తెలిపారు.
- తుర్కయంజాల్ - ప్రభాత సూర్యుడు

## నేటి నుండి బూత్ స్థాయిలో ఇంటింటికి సర్వే

**జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివస్**



పాడేరు - ప్రభాత సూర్యుడు : ఈనెల 21వ తేదీ నుండి బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి సర్వే చేస్తారని జాయింట్ కలెక్టర్ జె శివ శ్రీనివాస్ చెప్పారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించాలని సూచించారు. బూత్ స్థాయిలో వచ్చే నెల 21వ తేదీ వరకు ఓటర్ జాబితా సర్వే చేయడం జరుగుతుందన్నారు. పారం ఆరులో ఓటరు నమోదు పారం ఏడులో ఓటర్ తొలగింపు పారం ఎనిమిదిలో ఓటరు మార్పులు చేర్పులు చేస్తారని చెప్పారు. ఓటర్ నమోదు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పంచాయతీ ద్వారా మృతి చెందిన ఓటరు వివరాలు సేకరించమని మృతి చెందిన ఓటరు పేర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. ఓటరుకు రెండు చోట్ల ఓటు హక్కు ఉండకూడదు అన్నారు. మండల స్థాయిలో బూత్ స్థాయి అధికారులు బూత్ ఏజెంట్లతో తహసిల్దారులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. బూతులు సంఖ్య పెంచాలని పొలిటికల్ పార్టీ నేతలు కోరగా ప్రతిపాదన ఇస్తే రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చర్చించి ఎన్నికలు కమిషన్కు ప్రతిపాదిస్తామన్నారు. పివిటిజి ఓటర్లు నమోదుపై దృష్టి పెట్టి 18 వేల మందిని ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. 13225 అనుమానిత ఓటర్లు ఉన్నాయని వాటిని సమగ్ర విచారించి తొలగిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి అంబేద్కర్,వైసిపి, తెలుగుదేశం, జాతీయ జనతా పార్టీ,జాతీయ కాంగ్రెస్ పార్టీ, బిపి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పొంగి పొర్లుతున్న నక్క వాగు

రాజన్న సిరిసిల్ల - ప్రభాత సూర్యుడు : గురువారం రాత్రి కురిసిన వర్షానికి వేములవాడ మండలం హన్మాజీపేట నక్క వాగు పొంగి ప్రవహిస్తోంది. గంజి వాగు, కట్టుకాలువలు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రయాణికులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు

## భద్రాచలం వద్ద గోదావరి స్వల్పంగా తగ్గుదల

భద్రాచలం - ప్రభాత సూర్యుడు : భద్రాచలం వద్ద గోదావరి వరద శుక్రవారం ఉదయం 7 గంటలకు 43.90 అడుగులున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. గోదావరి నుండి 9 లక్షల 71 వేల 134 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 20వ తేది రాత్రి 10 గంటలకు 44.30 అడుగులు వచ్చిన గోదావరి ఈ రోజు ఉదయం 6 గంటలకు 43.90 అడుగులకు చేరిందని చెప్పారు. లక్ష్మీ బ్యారేజి మరియు సమ్మక్క బ్యారేజిల నుండి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినందున నెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముంపుకు గురైన కొత్తకాలనీలోని 24 కుటుంబాలకు చెందిన 90 మందిని పునరావాస కేంద్రానికి తరలించినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటలు చోటు చేసుకోలేదని, ప్రజలు ప్రభుత్వ యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ రక్షణ చర్యలకు సహకరిస్తున్నారని చెప్పారు. పరిస్థితులు సాధారణ స్థాయికి వచ్చే వరకు ప్రజలు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు సూచించారు. వర్ష సూచనతో పాటు మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉన్నదని కాబట్టి అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా ప్రియాంక అల సూచించారు.

## గంజాయి స్వాధీనం

భద్రాద్రి - ప్రభాత సూర్యుడు :
ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ డి.టి.ఎఫ్ టీమ్స్ ఖమ్మం కొత్త బస్టాండ్ శ్రీ శ్రీ సర్కిల్ లో తనిఖీ లు చేస్తుండగా కొత్త బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ఒడిశా కి చెందిన జగబంధు బాటే అనే వ్యక్తి వద్ద సుమారుగా 5 కేజీ ల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుండి హైదరాబాద్ కి గంజాయి ని తీసుకెళ్లి అక్కడ పాకెట్స్ రూపంలో విక్రయిస్తానని నిందితుడు తెలిపాడు. ఈ దాడులలో సిఐ సర్వేశ్వర్, ఏస్.ఐ లు అనిల్, అచ్చారావు, రబ్బానీ సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టుకు భారీ ఇన్ ఫ్లో

నిర్మల్ - ప్రభాత సూర్యుడు :
కడెం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. దాంతో అధికారులు ప్రాజెక్ట్ 11 వరద గేట్లు ఎత్తివేసారు. నిండు కుండలా కడెం ప్రాజెక్టు కనిపించింది. ప్రాజెక్టు పూర్తిస్తాయి నీటిమట్టం 700 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 696.250 అడుగులు. ఇన్ ఫ్లో 186200 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో 136291క్యూసెక్కులు.

# బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా క్యామ

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు
ఆపదలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబానికి నేనున్నానంటూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ అండగా నిలుస్తున్నారు. గత కొంతకాలంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఆపదలో ఉన్న కార్యకర్తల, ప్రజల కుటుంబాలకు ఆర్థికంగా తోడుగా నిలబడుతున్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టి అన్నారంలోని వైయస్సార్ కాలనీకి చెందిన షంబుకర్ నాగమణి ఇటీవల అగ్ని ప్రమాదంలో మరణించడంతో శుక్రవారం ఆమె





కుటుంబ సభ్యులను పరామర్శించి, రూపాయలు 10, 000/- ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆర్కే నగర్ కు చెందిన గంగుల చెన్నమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సిద్దెంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పాశం అర్చన దామోదర్, రమావత్ పరుశురాం, మాజీ కౌన్సిలర్లు అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి, దేవిడి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, రాయిపోల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

### తారామతి పేట,బాటసింగారం పల్లె

## దవాఖానాలకు జాతీయ స్థాయి గుర్తింపు

**- నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్ క్యూ ఏ ఎస్) సభ్యుల పరిశీలన**




ఎన్ క్యూ ఏ ఎస్ సభ్యులతో జిల్లా మరియు మండల వైద్యాధికారులు, సిబ్బంది

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని తారామతి పేట, బాటసింగారం గ్రామాల పల్లె దవాఖానాలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూ ఏ ఎస్) సంస్థ సభ్యులు శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల వైద్యాధికారి డాక్టర్ శ్వేత పర్యవేక్షణలో తారామతి పేట హెల్త్ వెల్నెస్ సెంటర్ (హెచ్ డబ్ల్యు సి) ను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు హెల్త్ వెల్నెస్ సెంటర్లు తీసుకుంటున్న రోగి భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, క్లినికల్ ఫలితాలు మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను పరిశీలించారు. వైద్య ప్రమాణ సేవలను మెరుగు పరుచుకునేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని డాక్టర్ శ్వేత మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోనే అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తారామతి పేట, బాటసింగారం గ్రామాలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడం సంతోషకరమని, వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువుగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ క్యూ ఏ ఎస్ సభ్యులు డాక్టర్ శాలిని చావ్లా, డాక్టర్ అనిత చౌరాసియా, జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర రావు, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డా. బి ఓ ధరణి కుమార్, మండల వైద్యాధికారిని డా. శ్వేత, ఎమ్ ఎల్ హెచ్ పి డా. లింగస్వామి, పి ఓ డా. అక్రమ్, సిహెచ్ఓ వెంకట్ రెడ్డి, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల - ప్రభాత సూర్యుడు : రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పట్టణంలోని 1వార్డు కి చెందిన పల్లపు కుమార్, వల్లేపు శ్రీకాంత్, శ్రీకాంత్ దావీద్ లు కౌన్సిలర్ కుసరీ అనిల్,రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వల్లేపు మొగిలి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరగా జగిత్యాల పట్టణ శుభ మస్తు కన్వెన్షన్ లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేకర్ గౌడ్బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నయిని అన్నారు..కేసిఆర్ నాయకత్వాన్ని యువత బల పరు స్తున్నరన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మందికి ఫీజు రీయి ంబర్స్మెంట్ అందుకున్నాయని,5 లక్షల మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య నాణ్యమైన వసతి అందుతుందన్నారు.రాష్ట్రంలో మొత్తంగా 47 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో..9 గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రైవేట్ రంగంలో ఐటి శాఖ మంత్రి కృషి తో 15 లక్షల పైగా



యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు.బిసి కుల వృత్తులు సహకారానికి ప్రోత్సాహకంగా ఈనెల 300 మందికి..వచ్చేనెల నుండి 400 మందికి చొప్పున పంపిణీ చేయనట్లు తెలిపారు.జగిత్యాల లో నిర్మిస్తున్న 4,500 డబల్ ఇండ్లకు గతంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మధ్య తేడా ప్రజలు గమనించాలని అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి,పట్టణ పార్టీ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,అడువల జ్యోతి,బాలే శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం,దుమాల రాజ్ కుమార్,తాజ్,యూత్,కార్మిక,బిసి,ఎస్సీ ,సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు కత్రోజ్ గిరి,గిరి,శెట్టి శ్రీనివాస్,లవంగ రాజు,పవన్,కౌన్సిలర్ ఫోరం జిల్లా అధ్యక్షులు పాంబల రామ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ్ల జగదీష్,నాయకులు,కౌన్సిలర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

భద్రాద్రి -ప్రభాత సూర్యుడు:
ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ డి.టి.ఎఫ్ టీమ్స్ ఖమ్మం కొత్త బస్టాండ్ శ్రీ శ్రీ సర్కిల్ లో తనిఖీ లు చేస్తుండగా కొత్త బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ఒడిశా కి చెందిన జగబంధు బాటే అనే వ్యక్తి వద్ద సుమారుగా 5 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుండి హైదరాబాద్‌కి గంజాయి ని తీసుకెళ్లి అక్కడ పాకెట్స్ రూపంలో విక్రయిస్తానని నిందితుడు తెలిపాడు. ఈ దాడులలో సిఐ సర్వేశ్వర్, ఏస్.ఐ లు అనిల్, అచ్చారావు, రబ్బానీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రిలో ప్రకృతి సోయగాలు

యాదాద్రి- ప్రభాత సూర్యుడు :
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రకృతి అందాలు కనువిందు చేస్తున్నాయి. ప్రధాన పర్యాటక కేంద్రమైన ప్రధాన పర్యాటక కేంద్రమైన భువనగిరి కోట, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గోపు రాలు, ప్రకృతి అందాలను కనువిందు చేస్తున్నాయి. కొండపై నుండి అందమైన జల పాతాలు జాలు వారు తుండడంతో ప్రకృతి ప్రేమి కులు మంత్రము గ్ధులవుతున్నారు. వారి వారి సెల్ఫోన్లో చిత్రీకరిస్తున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రధాన గోపురాలు వర్షపు నీటితో కిందికి జాలు వారు ఉండడంతో కొత్త అందాలను సంతరించుకున్నాయి..

## జంట జలాశయాలకు వరద నీరు

రంగారెడ్డి -ప్రభాత సూర్యుడు :
రాజేంద్రనగర్ ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జంట జలాశయాల్లోకి పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రెండు రోజులుగా జలాశయాల్లోకి వరద ప్రారంభమైంది. ఈ సందర్భంగా హిమాయత్ సాగర్ జలాశయాల్లోకి 400 క్యూసెక్కుల వరద వస్తుండడంతో, చెరువు నీటిమట్టం స్థాయి 1764 టవవబిబ కాగా 1762 ఫీట్స్ అడుగులు నీరు చేరింది. మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, అడిషనల్ డీసీపీ, ఏసీపీ గంగాధర్, జలమండలి జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, మేయర్ మహేందర్ గౌడ్ సిబ్బందితో కలిసి జలాశయాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ తగ్గిన జాగ్రత్తలు తీసుకు ంటున్నారు.

## చెట్టు కూలి కారు ధ్వంసం

మల్కాజ్ గిరి-ప్రభాత సూర్యుడు : మల్కాజిగిరి పరిధిలోని మౌలాలి గ్రీన్ హిల్స్ కాలనీ వద్ద ఉన్న ఒక పెద్ద వృక్షం కూలి రోడ్డుపై ప్రయాణిస్తున్న కారుపై పడింది. ఘటనలో ప్రయాణికుడికి స్వల్ప గాయాలు అయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు హుటాహుటిన స్పందించారు. డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సర్దుబాటు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివ శంకర్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215